# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 234(కాంప్లిమెంటరీ కాపీ) 13-5 - 2024 పేజీలు : 14

Digital Edition


# నేడే పోలింగ్




- ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభం
- 17 లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీకి ఎన్నికలు
- లోక్‌సభ బరిలో 525 మంది, కంటోన్మెంట్ బరిలో 15 మంది
- రాష్ట్రంలో 3,32,32,318 మంది ఓటర్లు
- నిర్దేశిత సమయానికి క్యూలో ఉన్న వారికే ఓటేసేందుకు అనుమతి
- పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఈసీ పకడ్బందీ చర్యలు

హైదరాబాద్:

లోక్‌సభ నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి నేడు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం రాత్రికల్లా ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకు పోలింగ్ అధికారులు(పీవో) మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. వివరాలు 2లో



# ఈదురుగాలుల వర్షం..

**-ఈదురుగాలుల వర్షం.. ఇబ్బంది పడ్డ ఎన్నికల సిబ్బంది**

**- ఆసిఫాబాద్‌లో తెగిన గుండివాగు తాత్కాలిక వంతెన**

-కామారెడ్డి / ఆసిఫాబాద్

అకాల వర్షానికి, ఈదురుగాలులకు ఎన్నికల కోసం సిద్ధమవుతున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మైదానంలో అధికారులు ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఆదివారం అనుకోకుండా ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన టెంట్ పడిపోయి టెంట్ నుంచి నీళ్లు రావడంతో నిలబడటానికి సైతం సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. కొంతమంది ఫ్లెక్సీలు కప్పుకొని వర్షం పడకుండా జాగ్రత్త పడగా, కొందరు తమ సామగ్రిని పట్టుకొని కళాశాల వరండాలోకి పరుగులు తీశారు. భారీ వర్షం కురవడంతో ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నా ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ కలవకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. వివరాలు 2లో




# గ్రామ పంచాయతీలను నడిపేదెట్లా?

**నిధుల్లేక పంచాయతీల్లో పేరుకుపోతున్న సమస్యలు**

**ఆందోళనలో పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు**

హైదరాబాద్, మే 12 ):

గ్రామపంచాయతీలు నిధుల సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బుల్లేని దుస్థితి. పంచాయతీ భవనాల కరెంటు బిల్లులు కట్టడానికి కూడా నిధుల్లేవని పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిడికి లోనవుతున్నారు. రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక సంఘం(ఎసఎఫసీ) నిధులను సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో గ్రామ పంచాయతీల్లో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు 2లో

- ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభం
- 17 లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీకి ఎన్నికలు
- లోక్‌సభ బరిలో 525 మంది, కంటోన్మెంట్ బరిలో 15 మంది
- రాష్ట్రంలో 3,32,32,318 మంది ఓటర్లు
- నిర్దేశిత సమయానికి క్యూలో ఉన్న వారికే ఓటేసేందుకు అనుమతి
- పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఈసీ పకడ్బందీ చర్యలు

హైదరాబాద్:

లోక్‌సభ నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి నేడు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం రాత్రికల్లా ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకు పోలింగ్ అధికారులు(పీవో) మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఏజెంట్లనుంచి ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని నివృత్తి చేసి ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభిస్తారు. సమ్యస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 13 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు, మిగతా 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35,809 పోలింగ్ కేంద్రాల్లో 3,32,32,318 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి వరుసలో నిలబడే వారికి ఎంత సమయమైనా ఓటు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి జీపీఎస్ వాహనంలో కేటాయించిన స్ట్రాంగ్ రూంలకు తరలిస్తారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాటికి మూడంచెల భద్రత కల్పిస్తారు. ఇన్నర్ సర్కిల్‌లో కేంద్ర దళాలు, సెకండ్ సర్కిల్‌లో స్టేట్ రిజర్వ్ దళాలు, చివరి సర్కిల్‌లో స్థానిక పోలీసులు పహారా కాస్తారు. రాష్ట్రంలో ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 525 మంది అభ్యర్థులు

రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 525 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధానంగా ముఖాముఖి పోటీ నెలకొని ఉంది. బీజేపీ బలంగా ఉన్న కరీంనగర్, సికింద్రాబాద్, నిజామాబాద్ లాంటి కొన్ని నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ ఉందని భావిస్తున్నారు. పార్టీ మారి ఇతర పార్టీ అభ్యర్థులుగా బరిలో నిలిచిన దానం నాగేందర్, కడియం కావ్య, బీబీ పాటిల్, రంజిత్ రెడ్డికి ఈ ఎన్నికలు అగ్నిపరీక్షగా మారనున్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి, లోక్‌సభకు పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాజిరెడ్డి గోవర్ధన్‌లకు సైతం ఈ ఎన్నికలు చావోరేవో తేల్చనున్నాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. డబ్బు, అధికారం, కులం, తదితర అంశాల ప్రాతిపదికన హెూరాహెూరీగా సాగిన ఎన్నికల సంగ్రామంలో ఓటర్లు ఎవరిని కనికరించారన్నది జూన్ 4న తేలనుంది.

ఈవీఎంలు మొరాయిస్తే రీప్లేస్

పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలు మొరాయిస్తే ఈసీ నిబంధనల ప్రకారం సెక్టర్ ఆఫీసర్లు మార్చనున్నారు. ఇందుకోసం 25 శాతం ఈవీఎంలను అదనంగా అన్ని నియోజక వర్గాల వారీగా అందుబాటులో ఉంచారు. చిన్న చిన్న సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే బాగు చేసేందుకు వాటిని సరఫరా చేసిన ఈసీఐఎల్ కంపెనీ ఇంజినీర్లు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఇద్దరేసి చొప్పున అందుబాటులో ఉంటారు. పోలింగ్ స్టేషన్లో దౌర్జన్యం, ఓట్ల గందర గోళం, రిగ్గింగ్, ప్రలోభాలు లాంటి సంఘటనలు జరిగితే స్థానికి పీవో ఇచ్చే నివేదిక ఆధారంగా ఎన్నికల సంఘం రీపోలింగ్‌కు ఆదేశిస్తుంది.

ఓటర్లకు ఈసీ సూచనలు

1). ఓటు వేయడానికి వెళ్లేటప్పుడు ఎవరూ తమ మొబైల్‌ని తీసుకెళ్లకూడదు.

2). ఓటు వేసేటప్పుడు స్లిప్ కనిపించే వరకు (7 సెకన్లు) బటన్‌ను నొక్కి ఉంచండి.

3) ఈవీఎం మెషీన్‌లోని బటన్‌ను నొక్కినప్పుడు స్లిప్ బయటకు వచ్చే వరకు బటన్ నుండి వేలిని తీసివేయకూడదని గుర్తుంచుకోండి.

4) స్లిప్‌తో మీ ఓటు వేశామని నిర్ధారించుకున్న తర్వాత బయటకు రండి

5). మీ ఓటు ఇదివరకే ఎవరైనా వేస్తే వెంటనే పీవోకు ఫిర్యాదు చేసి టెండర్ ఓటు వేయవచ్చు

6). పోలింగ్ స్టేషన్లో అవకతవకలు జరిగితే వెంటనే సీ విజిల్, 1950 టోల్‌ఫ్రీ నెంబర్ ఎన్‌జీఎస్‌పీ పోర్టల్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయండి.

## ఓటే అడగట్లే..!

**పలు కాలనీవాసుల ఎదురుచూపులు**
**అందరికీ అందని ఎన్నికల 'తాయిలాలు'**
**పక్క కాలనీల్లో ఇస్తున్నారేమోనని ఆరా!**
**రాత్రి వరకూ నేతల చుట్టూ ప్రదక్షిణలు**
**పైనుంచి వచ్చినా పంచట్లేదని ఆగ్రహం**
**ఖమ్మంలో ఓటుకు 500.. కొందరికే!**



హైదరాబాద్ సిటీ, ఖమ్మం, మే 12 :

ప్రచార పర్వం ముగిసి ప్రలోభాల పర్వానికి తెరలేచినా ఇంకా డబ్బులు అందకపోవడం.. కనీసం ఓట్లు అడగడానికి కూడా నాయకులు రాకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు.. ఉప్పల్ నియోజకవర్గంలోని సూర్యనగర్ ప్రాంతంలో.. ఓటు వేయాలంటూ ఏ పార్టీకి చెందిన నాయకులూ ఇంటికొచ్చి అడగట్లేదంటూ చాలా మంది మహిళలు చెబుతున్నారు. ఇటీవల రోడ్‌షో సందర్భంగా స్థానిక పార్టీ నేతలు పిలిస్తే వెళ్లామని.. అప్పుడు రూ.300 చొప్పున ఇచ్చారని, ఆ తర్వాత నాయకులు తమ వైపు తిరిగి చూసిందే లేదని ఒక మహిళ ఆవేదన వెలిబుచ్చారు. సూర్యనగర్ ప్రాంతంలోనే కాదు. నగరంలోని పలు కాలనీల్లో ఇదే పరిస్థితి కనిపిస్తున్నట్టు సమాచారం. అసెంబ్లీ, జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంలో ఇంటింటికీ తిరిగి ఓటేయ్యాలంటూ అభ్యర్థించడమే కాకుండా మద్యం, డబ్బులు పంచిన నాయకులు.. ఈసారి కొన్ని ప్రాంతాల్లో అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం గమనార్హం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో.. రాజధాని, శివారు ప్రాంతాల్లోని లోక్‌సభ నియోజకవర్గాల్లో పోటీపడుతున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఒక్కొక్కరూ కనీసం దాదాపు రూ.50 కోట్ల మేర ఎన్నికల ఖర్చును అంచనా వేసుకున్నట్లు తెలిసింది. ఇంకొకరైతే వంద కోట్లయినా పర్లేదు, గెలుపు సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. కానీ.. 'పంపిణీలు' కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావడం, కొన్నిచోట్ల అసలు ఓటే అడగకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఉదాహరణకు.. ముషీరాబాద్‌లోని ఓ బస్తీలో ఓటుకు రూ.500 వరకూ పంపిణీ చేయగా, సమీపంలోని మరో బస్తీలో అసలు డబ్బులే ఇవ్వలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పోలింగ్ కావడంతో.. ఆదివారం మద్యం, డబ్బు పంచుతారని పలు కాలనీలు, బస్తీలవాసులు రోజంతా ఇంట్లోనే ఉండి ఎదురుచూశారు. కానీ ఎక్కడా నాయకుల జాడ కనిపించలేదు. దీంతో సాయంత్రానికి వారంతా ఒకచోట చేరి.. డబ్బులేమైనా ఇస్తున్నారా? అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు. వేరే ప్రాంతాల్లో ఉన్న తమ స్నేహితులు, బంధువులకు ఫోన్లు చేసి ఆరా తీస్తున్నారు. ఖైరతాబాద్‌లోని చింతలబస్తీ ప్రాంతంలో ఒక పార్టీ.. ఎప్పుడూ డబ్బు పంపిణీ బాధ్యతను స్థానిక నేతకు అప్పగిస్తుంది. సాధారణంగా పోలింగ్ తేదీకి రెండు రోజుల ముందే ఆయన డబ్బు, మద్యాన్ని ఓటర్లకు సరఫరా చేస్తారు. కానీ ఈసారి ఆయన్నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడంతో.. స్థానికులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే.. "డబ్బులేమైనా ఇస్తరా?" అని సదరు లీడర్ ఇంటి చుట్టూ ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు తిరిగినట్లుగా తెలిసింది. సంబంధిత డివిజన్ స్థాయి నేతకు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో వారంతా ఉసురుమంటూ వెనుదిరిగినట్లు సమాచారం.

పైసలొచ్చినా..

సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఓ అభ్యర్థి.. పార్టీ నుంచి వచ్చిన ఫండ్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జులకు చేరవేసినా... అక్కడి నుంచి డివిజన్ స్థాయిలో కార్పొరేటర్లకు వచ్చాయా? ఇంకా కిందిస్థాయికి చేరకుండా ఎక్కడికక్కడే దిగమింగినట్టు పార్టీ నేతలు, కార్యకర్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఖమ్మంలో కూడా కొందరు అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాలు, గంపగుత్తగా తమకు ఓట్లు పడే ప్రాంతాలు, పోటీ హెూరాహెూరీగా ఉండే చోట్ల మాత్రమే ఓటుకు రూ.500 చొప్పున పంపిణీ చేసినట్టు సమాచారం. పట్టణాలు, మండల కేంద్రాల్లోని ప్రముఖ ప్రాంతాలు, ఉద్యోగులు, వ్యాపారులు ఎక్కువగా ఉండే నివాసప్రాంతాల్లో, అపార్ట్‌మెంట్లలో నగదు పంపిణీ చేయలేదు.

## ఈదురుగాలుల వర్షం..

-ఈదురుగాలుల వర్షం..%-% ఇబ్బంది పడ్డ ఎన్నికల సిబ్బంది
- ఆసిఫాబాద్‌లో తెగిన గుండివాగు తాత్కాలిక వంతెన

-కామారెడ్డి / ఆసిఫాబాద్

అకాల వర్షానికి, ఈదురుగాలులకు ఎన్నికల కోసం సిద్ధమవుతున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మైదానంలో అధికారులు ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఆదివారం అనుకోకుండా ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన టెంట్ పడిపోయి టెంట్ నుంచి నీళ్లు రావడంతో నిలబడటానికి సైతం సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. కొంతమంది ఫ్లెక్సీలు కప్పుకొని వర్షం పడకుండా జాగ్రత్త పడగా, కొందరు తమ సామగ్రిని పట్టుకొని కళాశాల వరండాలోకి పరుగులు తీశారు. భారీ వర్షం కురవడంతో ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నా ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ కలవకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పీటీజీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఉన్న రిజర్వు సిబ్బందికి వేసిన టెంట్లు కూలిపోవడంతో పక్కనే ఉన్న వరండాలోకి వెళ్లారు. గుండి గ్రామానికి వెళ్లే తాత్కాలిక వంతెన తెగిపోవడంతో పోలింగ్ సిబ్బంది కమన, కన్నరగాం గ్రామాల మీదుగా గ్రామానికి చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వర్షానికి నీరు నిలిచిపోవడంతో సిబ్బంది ఇబ్బంది పడ్డారు. బాలుర పాఠశాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు వర్షం అడ్డంకిగా మారింది



# సమస్యాత్మక ప్రాంతాలపై సాయుధబలగాల డేగకన్ను

**- లోక్‌సభ ఎన్నికలకు పోలీసు యంత్రాంగం సమాయత్తం**
**- 30 వేల మందికిపైగా బైండోవర్**
**- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల బందోబస్తు**

ప్రత్యేక ప్రతినిధి

లోక్‌సభ ఎన్నిలను పురస్కరించుకుని లక్ష మందికిపైగా పోలీసులు అప్రమత్తం అయ్యారు. సోమవారం రాష్ట్రంలో జరిగే 17 లోక్‌సభ, కంటోన్మెంట్ శాసనసభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుండ టంతో ఆదివారం సాయంత్రం నుంచే ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులను మోహరించారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడటానికి కేంద్ర సాయుధబలగాలు, ఏపీఎస్పీ బెటాలియన్లు, సివిల్ పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ సాయుధబలగాలు, హెూంగార్డులు, ఇతర రాష్ట్రాల పోలీసులు కలిపి మొత్తం లక్ష మందికిపైగా పోలీసులు ఎన్నికల బందోబస్తులో పాలుపంచుకోనున్నారు. ముఖ్యంగా అత్యంత సున్నిత మైన ప్రాంతాలు, మతఘర్షణలు, రాజకీయ వైషమ్యాలు చెలరేగే పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలతో కూడిన మెరుపు దళాలు కాపుకాస్తున్నాయి. అలాగే, మొబైల్ స్పెషల్ దళాలు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో ప్రతి పది నిమిషాలకు ఒకసారి తిరుగుతూ బందోబస్తును పర్యవేక్షిస్తున్నాయి. మరోపక్క ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలో ప్రవేశించే 89 అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద కూడా సాయుధబలగాలతో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ప్రధాన మూడు కమిషనరేట్ల పరిధిలో 30 వేల మందికిపైగా రౌడీలు, గుండాలు, పాత నేరస్తులను బైండోవర్ చేశారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగడానికి గానూ రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రతిక్షణం క్షేత్రస్థాయి నుంచి సమాచారాన్ని తెప్పించుకుంటున్నారు. తగిన చర్యలను తీసుకుంటున్నారు. రాష్ట్ర డీజీపీ రవిగుప్తా స్వీయపర్యవేక్షణలో శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ సంజరు కుమార్ జైన్ నేతృత్వంలో ఈ కంట్రోల్ రూమ్ నడిపిస్తున్నారు. పోలింగ్ ప్రక్రియ నుంచి ఓట్ల లెక్కింపు దశ



వరకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తున్నదని డీజీపీ రవిగుప్తా తెలిపారు.

ఇదిలా ఉంటే పోలింగ్ పూర్తికాగానే కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేలా ప్రత్యేక సెక్యూరిటీ దళాలను కూడా ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీఆర్‌పీఎఫ్, ఏపీఎస్పీ బెటాలియన్, సివిల్ పోలీసులతో మూడంచెలుగా భద్రతను ఏర్పాటు చేశారు. ఇక, రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం ఉన్న ఉత్తర తెలంగాణలోని ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలలో మావోయిస్టుల నుంచి ఎలాంటి ప్రమాదం రాకుండా గ్రేహౌండ్స్ బలగాలతో కూబింగ్ ఆపరేషన్లను ఉధృతం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రక్రియకు, డబ్బుల పంపిణీని అడ్డుకునేందుకు అనుమానిత ప్రాంతాలపై పోలీసుల దాడులు కొనసాగుతున్నాయి. పలుచోట్ల డబ్బులు, మద్యంతో ఇతర గిఫ్టులను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు ఉన్నతాధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు అవాంతరాలు తలపెడితే ఎంతటి వారినైనా వదలిపెట్టబోమని డీజీపీ రవిగుప్తా హెచ్చరించారు.

## గ్రామ పంచాయతీలను నడిపేదెట్లా?

**నిధుల్లేక పంచాయతీల్లో పేరుకుపోతున్న సమస్యలు**
**ఆందోళనలో పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు**

హైదరాబాద్, మే 12 ):

గ్రామపంచాయతీలు నిధుల సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బుల్లేని దుస్థితి. పంచాయతీ భవనాల కరెంటు బిల్లులు కట్టడానికి కూడా నిధుల్లేవని పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిడికి లోనవుతున్నారు. రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక సంఘం(ఎసఎఫసీ) నిధులను సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో గ్రామ పంచాయతీల్లో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఎస్ఎఫసీ కింద ప్రతి నెలా రూ.230 కోట్లకు పైగా విడుదల చేయాల్సి ఉంటుంది. 2022 ఆగస్టు వరకు పంచాయతీల ఖాతాల్లో నిధులు జమచేసిన రాష్ట్ర సర్కారు.. ఆ తర్వాత పెండింగ్ పెడుతూ వస్తోంది. దీంతో, మొత్తంగా గ్రామపంచాయతీలకు ఎస్ఎఫసీ నిధులు రూ.4,600 కోట్లు రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. జనాభా ప్రాతిపదికన పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడం, ఇతర ఆదాయ వనరుల్లేక పోవడంతో గ్రామాల్లో కనీస సమస్యలను కూడా పరిష్కరించే పరిస్థితి లేకుండా పోయిందని సంబంధిత విభాగాలు చెబుతున్నాయి.

### పాలకవర్గాల ఎన్నిక తర్వాతే నిధులు

పంచాయతీలకు సక్రమంగా నిధులు విడుదల చేయకపోయినా పాలకవర్గాలు ఉన్నపుడు సర్పంచులు ఏదో విధంగా డబ్బులు సర్దుబాటుచేసి పనులు ఆగకుండా చూసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 2 నుంచి పంచాయతీల్లో ప్రత్యేక పాలన ప్రారభమైంది. కొన్ని చోట్ల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పనులు నిలిచిపోకుండా ఉండేందుకు డబ్బులు సర్దుబాటు చేసినప్పటికీ.. నెలల తరబడి పంచాయతీలను ఎలా నిర్వహించాలన్న దానిపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో రావని, మళ్లీ పంచాయతీల పాలకవర్గాలను ఎన్నుకొన్న తర్వాతే కేంద్రం నిధులు వస్తాయని పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారి ఒకరు తెలిపారు. గతంలో ఎస్ఎఫసీ నిధులు రాకున్నా.. కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా పాలకవర్గాలు గ్రామ పంచాయతీలను నెట్టుకువచ్చాయి. ఇప్పుడు రాష్ట్రం, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏవీ రాకపోవడంతో ఆదాయ వనరుల్లేని గ్రామాల పరిస్థితి దయనీయంగా మారింది.

### వేతనాల కోసం కార్మికుల ఒత్తిడి

గ్రామ పంచాయతీల్లో నిధుల్లేక చాలా చోట్ల సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదు. ఫలితంగా కార్మికులు పనులు చేయడం లేదు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ప్రతి 500 మంది జనాభాకు ఒక మల్టీపర్పస్ కార్మికుడిని నియమించే అవకాశం కల్పించింది. వీరు విద్యుత్ లైట్లు, పారిశుద్ధ్యం, మురుగు కాల్వల్లో పూడిక తొలగింపు, చెత్త ట్రాక్టర్ నడిపించడం, మంచినీటి సరఫరా వంటి పనులు చేయాల్సి ఉంటుంది. వీరికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. ఇక, మేజర్ పంచాయతీల్లో అవసరమైనంత సంఖ్యలో పారిశుద్ధ్య సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కూలీలను నియమించుకుంటే.. వారికి డబ్బులు చెల్లించడం కష్టంగా ఉంటోందని, ఇప్పటికే బకాయి వేతనాల కోసం కార్మికులు తమపై ఒత్తిడి తెస్తున్నారని ప్రత్యేకాధికారులు చెబుతున్నారు.

## మాతృ దినోత్సవ సందర్భంగా పండ్లు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ. మాతృమూర్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని చర్ల మండల కేంద్రంలోని శ్రీ శివ గాయత్రి ప్రైవేటు వైద్యశాలలో ఉన్నటువంటి పేషెంట్స్ కి మాతృమూర్తులకు మాతృ దినోత్సవ సందర్భంగా పండ్లు,పాలు పంపిణీ చేసిన సమాజ సేవకులు, మాజీ రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి. ఆంజనేయులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అటువంటిది ఈ రోజుల్లో తల్లిదండ్రులను చాలామంది అనాధాశ్రమాలలో వదిలివేయడం, ఆస్తుల కోసం తల్లిదండ్రులను పంచుకోవడం, చివరికి ప్రాణాలు తీయడానికి కూడా లెక్కచేయడం లేదు తల్లి, దండ్రులు మనకు జన్మనిచ్చిన వారు కాబట్టి వారిని బ్రతికున్నంత కాలం చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. చర్ల మండలానికి అత్యంత అవసరమైన గైనకాలజీ డాక్టర్ అక్కినేని. శ్రీకాంతి సేవలు రంగారావు క్లినిక్ నందు 15 రోజులకు ఒకసారి వైద్య సేవలను అందించబడును కావున మండల ప్రజలు వినియోగించుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో లయన్ నీలి. ప్రకాష్, నల్లూరి. మురళి, మల్లికార్జున్ రావు, చంటి, రిత్విక్, మీసాల. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ :: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మే 12 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు లో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

ములుగు జిల్లా పరిదిలో కాపాడటం కోసం మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి , ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం కోసం , లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా 11.05.2024 సాయంత్రం 4.00 గంటల నుండి 14.05.2024 సాయంత్రం 4.00 గంటల వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఐదుగురు (5) కంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయం లో చట్టవిరుద్ధమైన సమావేశాలపై పూర్తి నిషేధం మరియు బహిరంగ సభల నిర్వహణపై నిషేధం ఉంటుంది అని పేర్కొన్నారు . ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

హనుమాన్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అధ్యక్షులు సిరందాసు వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక మే 12 దేవరకొండ జిల్లా నల్గొండ



సామాజిక కార్యకర్త సిరం దాసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మే -13న సోమవారం రోజున తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సోమవారం రోజున జరగబోయే ఎన్నికల్లో మహిళలు , రాజకీయ నాయకులు , ఉద్యోగులు,యువకులు , భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలింగ్ కేంద్రంలో మీరు వేసే ఓటు ఒక్క నిమిషమైనా మన భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ మీ ఓటును వృధా చేసుకోకుండా మీ యొక్క ఓటు ను వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సామాజిక కార్యకర్త సిరందాసు వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి /దబ్బటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ మాట్లాడుతూ మే -13న సోమవారం రోజున తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సోమవారం రోజున జరగబోయే ఎన్నికల్లో మహిళలు , రాజకీయ నాయకులు , ఉద్యోగులు,యువకులు , భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలింగ్ కేంద్రంలో మీరు వేసే ఓటు ఒక్క నిమిషమైనా మన భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ మీ ఓటును వృధా చేసుకోకుండా మీ యొక్క ఓటు ను వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ తెలియజేశారు.

## ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాగొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు త్యాగం సుధాకర్ రెడ్డి దశ దిన ఖర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ అదేవిధంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాలలో చాలా చురుగ్గా పాల్గొనే సుధాకర్ రెడ్డి లేకపోవడం పార్టీకి మరియు యూత్ కాంగ్రెస్ కి తీరని లోటని మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలూరి సత్యనారాయణరెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి ఐలూరి జనార్ధన్ రెడ్డి ఓబుల కృష్ణారెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి భూక్య రాంబాబు దర్శి కృష్ణ దర్శి కిరణ్ నాగిరెడ్డి చెరుకూరి సురేష్ దర్శి తిరుపతిరావు తదితరులు పాల్గొని సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించినారు.

# లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టు దిట్టంగా నిర్వహించాలి

-ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.

ఈవీఎంలను భద్రంగా తీసుకెళ్లాలి.

పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి.

వాహనాలకు జీపీఎస్ అనుసంధానం.



ప్రజాగొంతుక న్యూస్ ములుగు ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 12 : లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలాత్రిపాఠి అధికారులను సూచించారు.

ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్ప జెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధన లను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13 న పార్లమెంట్ ఎన్నికలు ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లో ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామ న్నారు.

పోలింగ్ కేంద్రాలకు కేటా యించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ లను సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను భద్రంగా తీసుకొని అప్రమ త్తంగా వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. అన్ని సక్రమంగా చూసుకోవా లని, ఏది మర్చిపోవద్దని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యత యుతంగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వ వద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా ఇక్కడ తత్కలింగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముకు తరలించాలని అనంతరం అన్ని సెక్టార్ల నుండి ఈవిఎం లు చేరుకున్న తదుపరి మహ బూబాబాద్ జిల్లా కు తరలించ బడునని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే ఈవీఎంలను పరిశీలించి సిబ్బందితోనూ మాట్లాడారు. పోలింగ్ కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా మే, 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు.

జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించా మని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవు తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశి స్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియో గించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజ, ఆర్డీ ఓ కే. సత్యపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ తమ ఓటు హక్కునువినియోగించుకోవాలి

### జిల్లాకలెక్టర్, సంతోష్.

### కలెక్టరేట్, గద్వాల.



పోలింగ్,కుఅన్నిఏర్పాట్లు చేశామని,13 వ తేదీన ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటుహక్కునువినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ విజ్ఞప్తి చేశారు.

నాగర్,కర్నూల్,పార్లమెంట్,ఎన్నికలనుపురస్కరించుకొని ఈ నెల 13 వ తేదీన నిర్వహించిన పోలింగ్,కోసంపగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ సమయం సాయంత్రం 6.00 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , ఓటింగ్,శాత%శీ%పెరగడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎన్నికలఅధికారిఈరోజు గద్వాల,అలంపూర్అసెంబ్లీసెగ్మెంట్లలోఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు.

79-గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలకు గాను పి.ఓ లు 303 , ఎ.పి .ఓ లు 303, ఓ.పి.ఓ లు 606 మొత్తం 1212 మందిఎన్నికలసిబ్బందితో పాటు అదనంగా 244మందినికేటాయించడం జరిగిందన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 44 మంది మైక్రోఅబ్జర్వర్లనునియమించడం జరిగిందని, గద్వాల్ లో 34 రూట్లను ఏర్పాటు చేసిఒక్కోరూట్ కుఒక్కోసెక్టార్అధికారిని నియమించడంజరిగిందని ఆయన అన్నారు. వారికిప్రత్యేకవాహనాలను ,పోలింగ్ సిబ్బందిని తరలించుటకు31బస్సులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 80- అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 291పోలింగ్ కేంద్రాలకు గాను పి.ఓ లు 291 , ఎ.పి .ఓ ల 291, ఓ.పి.ఓ లు 582 , రిజర్వు 236 మందిని కేటాయించడంజరిగిందని, సమస్యాత్మకపోలింగ్ కేంద్రాలలో 54 మంది మైక్రోఅబ్జర్వర్లనునియమించడం జరిగిందని అన్నారు. గద్వాల్ లో 31 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్ కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించడంజరిగిందని ఆయన అన్నారు. వారికిప్రత్యేకవాహనాలను , పోలింగ్ సిబ్బందిని తరలించుటకు31బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకుపోలింగ్, సిబ్బందిఈరోజుసాయంత్రం6.00 గంటల వరకు వారి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంజరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్,సిబ్బందికిఎలాంటి అసౌకర్యం కలగకుండాడిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద భోజన సదుపాయాలతో పాటు, త్రాగునీరు, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని కలెక్టర్,సంతోష్అన్నారుతీవ్రమైన ఎండలదృష్ట్యా పోలింగ్,సిబ్బందికిఅవసరమైన టెంట్లు, కూలర్లతో పాటు మెడికల్ కిట్లు ఓ ఆర్ఎస్,ప్యాకెట్లుతదితర వసతులు కల్పించడం జరిగిందన్నారు.ప్రశాంతవాతవారణంలో ఎన్నికలునిర్వహించడానికిఅన్నిశాఖలసమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసామనికలెక్టర్,తెలిపారు.ఓటువేయడంఅందరి బాధ్యత అని, జిల్లాలోని ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినుయోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### ప్రశాంతవాతావరణంలో

# ఎన్నికలు జరిగేలా లోక్ సభఎన్నికలకుకట్టుదిడ్డమైన భద్రత...

### -జిల్లా ఎస్పీ రీతిరాజ్.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.



అసెంబ్లీఎన్నికలమాదిరిగానేలోక్,సభఎన్నికలకు కూడాప్రశాంతంగా,పారదర్శకంగానిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీరితిరాజ్,పేర్కొన్నారు.

13.మే2024నజరిగబోయేపార్లమెంట్,ఎన్నికలకు చేపట్టిన భద్రతా చర్యలను ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసిమపనిచేయడంజరుగుతుందని జిల్లా ఎస్పి రితి రాజు తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణంకల్పిస్తున్నాం.శాంతి యుత వాతవారణంలోడబఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1200 మంది జిల్లా, రాష్ట్ర టి ఎస్ ఎస్ పిశిక్షణకానిస్టేబుళ్లు)మరియు కేంద్ర (3 కంపినీల ఐటిబిపిబలగాల)పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ,ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 65 రూట్ మొబైల్స్, 25 క్విక్ రియాక్షన్మటీమ్స్,స్ట్రయిస్రస్రకింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/ అబ్జర్వేషన్ టీమ్స్ లతో పకడ్బందీగభద్రతాచర్యలు చేపట్టడం జరిగిందని జిల్లాఎస్పీరీతిరాజ్,అన్నారు.

**జిల్లా లోని పోలింగ్ కేంద్రాల వివరాలు:**

జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్ లు 594, సాధారణ పోలింగ్ స్టేషన్లు 435 , క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 159.

సందర్భంగా ఎస్పీ రీతి రాజ్,మాట్లాడుతూఇప్పటివరకు,స్వాధీనపరుచుకున్న నగదు, లిక్కర్, ఇతర సామాగ్రి, మరియు బైండోవర్ చేసిన వ్యక్తుల వివరాలనుమీడియాకుతెలియజేశారు.

ఇప్పటివరకుస్వాధీనపరచుకున్ననగదురూ1,56,76,860 /-రూపాయలు,

లిక్కర్, కు సంబంధించి రూ 5344.095 లీటర్లు, సుమారుగా అంచనా విలువరూ37,08,066/- రూపాయలు మరియు

ఇతరసామాగ్రిసుమారుగాఅంచనవిలువరూ7500 /- రూపాయలుసీజ్ చేసినా నగదు, లిక్కర్, ఇతర వస్తువుల విలువ మొత్తంవిలువరూ1,93,92,426/- రూపాయలు

జిల్లాలో ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు (390)గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను మరియు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్,చేయడమైనదని, రౌడీ షీట్ కలిగిన వారినికూడాముందస్తుగా బైండోవర్ చేయడం జరిగింది. 32 మందిని ఎన్ బి డబ్ల్యు ఎగ్జిక్యూట్ చేయడం జరిగిందనీ జిల్లాఎస్పీతెలియచేశారు

ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపైకఠినంగా ఉన్నామన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకివచ్చిన రోజునుండిఇప్పటివరకు జిలాల్లోఎన్నికలనియామావళి ఉల్లంఘన కేసులు (04) నమోదు కావడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియుడిపాజిట్,కొరకు అండర్ సెక్షన్ 144 క్రైమ్ పీసీ అనుసరించి నిషేధాజ్ఞలుజారీచేయడం జరిగిందనీ, ఇప్పటికే జిల్లాలో ఉన్న మొత్తం (53) ఆయుధములు డిపాజిట్ కాబడినవనీ జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లా ప్రజలుపోలీసులకు సహకరిస్తూఎన్నికలకమిషన్ఆదేశించినఎన్నికలు నియమావళినీ పాటిస్తూ స్వేచ్ఛాయుతవాతావరణం లోఎలాంటి భయం, వత్తిడి లేకుండా ఓటు హక్కునువినియోగించుకోవాలని,అందుకుసంబందించిప్రజలకుసురక్షితమైన భద్రత ఏర్పాట్లు చేయడంజరిగినదనిఓటు ఉన్న అందరు ఓటు వేయాలనిఎస్పీకోరారు.ఓటర్లనుప్రలోభపెట్టడానికిడబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొనివెళ్తున్నట్లుసమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారంఅందించాలనిజిల్లాఎస్పీసూచించారు.

శాంతిభద్రతలకువిఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనిజిల్లాఎస్పీ తెలిపారు. ఎలాంటి భయం లేకుండా ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కునువినియోగించుకోవాలనిఎస్పీకోరారు.

# పోలింగ్ కు సర్వం సిద్ధం:: ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

## -ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.
## -ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి కే అనిల్ కుమార్.

ములుగు మే 12 :భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలోమహబూబాబాద్ లోక్ సభ స్థానం ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మే 13న ములుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల

నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 33 వేల 191 మంది ఓటర్లు, 226 మంది సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు.

జిల్లా పరిధిలో అత్యవసర సర్వీసుల కింద ఒక ఓటర్ మాత్రమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. జిల్లా పరిధిలో ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు.

ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 62 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,ఇక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతు న్నామని అన్నారు.జిల్లాలో ఎలాంటి వల్నరబుల్ పోలింగ్ కేంద్రం లేదని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 లొకేషన్స్ లో 258 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని



అన్నారు. మే 13న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి.ప్రియాంక అలా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మరియు మైక్రో అబ్జర్వర్ల తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జి కోల్టే పరిశీలనలో ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్ లైట్కన్ లో పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1105 పోలింగ్ కేంద్రాలకు గాను 1105 బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అదనంగా 20% సిబ్బందిని కేటాయించామని తెలిపారు. దీనితోపాటుగా మహిళా మరియు యూత్ పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను 225 మంది మైక్రోఅబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్



ధారా ప్రసాద్, రంగ ప్రసాద్, ఎస్ఐసీ డిఐఓ సుశీల్, పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం శ్రీ ఆదిమహా విష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం.జంగారెడ్డి మాట్లాడుతూ మే13న తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సోమవారం రోజున జరగబోయే ఎన్నికల్లో మహిళలు , రాజకీయ నాయకులు , ఉద్యోగులు,యువకులు , భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలింగ్ కేంద్రంలో మీరు వేసే ఓటు ఒక్క నిమిషమైనా మన భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ మీ ఓటును వృధా చేసుకోకుండా మీ యొక్క ఓటు ను వినియోగించుకోవాలని వరకాంతం జంగారెడ్డి తెలియజేశారు.

## భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకున్నాం:: ములుగు జిల్లా ఎస్పీ శబరిష్.



ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 12 : పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్ష పాతంగా శాంతియుతంగా జరిగేలా భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. ఈ మేరకు పోలీస్ అధికారు లకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక పోలీసు అధికారి ఉంటా రన్నారు. పెద్ద సంఖ్యలో రూట్ మొబైల్ పార్టీలను నియ మించడం జరిగిందన్నారు. ఒక్కో ప్రాంతానికి డిఎస్పి స్థాయి అధికారులను నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి గురువైన భగవద్ శ్రీ రామానుజాచార్యులవారి ఘనంగా తిరునక్షత్ర వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ రాయికల్

విశిష్టాద్వైత ప్రవర్తకాచార్యులు అష్టాక్షరీ మహామంత్రాన్ని ఆలయ గోపురము ఎక్కి జగద్వితము చేసి జగత్తంతటికి మోక్షమార్గాన్ని అందించిన భగవద్ శ్రీ రామానుజాచార్యుల వారి తిరునక్షత్రం వైశాఖ శుక్ల పంచమి సందర్భంగా వేంకటాపూర్ లో శ్రీలక్ష్మి పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గల భగవద్ రామానుజాచార్యుల మూర్తికి యథాశక్తిగా పట్టు వస్త్రం, పండ్లు సమర్పించి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి కి వేదపండితులు ఆలయ అర్చకులు వెంకటరమణ వేదమంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరునక్షత్ర వేడుకలను వికాస తరంగిణీ బాధ్యులు, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామివారి భక్తులు, శ్రీరామానుజ పాద దాసాను దాసాను దాసులు, టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ఘనంగా నిర్వహించి రామానుజుల వారి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మంగళాశాసనములను, అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్ శ్రీ రామానుజాచార్యుల వారు సమాజంలో నెలకొన్న రుగ్మతలను తొలగించడానికై రోజు సమానత్వాన్ని, సమతా మమతలను నెలకొల్పిన సమాతామూర్తి, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి శంఖ చక్రాలను అందించిప్, గురువైనారని అన్నారు. ధర్మో రక్షతి రక్షితః అన్నట్లుగా సనాతన ధర్మ పరిరక్షణ కై అందరు సమిష్టి కృషి చేయాలని, సనాతన ధర్మం లోనే లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వేజనా సుఖినోభవంతు, మానవ సేవగా సర్వప్రాణి సేవ అనే ఆచరణాత్తకత ఇమిడివుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ దొంగ జితేందర్ రెడ్డి, పుర్రె శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజా గొంతుక మే 12 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి :

ములకలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కొట్టే శ్రీను అనే పశువుల కాపరి ఇటీవల పశువులు మేపే క్రమంలో వాగులో పడి మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కొట్టే శ్రీను చిన్ననాటి మిత్రులు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి. స్నేహితులందరూ కలసి కొంతమేరకు ఆర్థికసాయం అందించారు.కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని,కుటుంబాన్ని ఆదుకోవాలని,కొట్టే శ్రీను కుమార్తె చదువుకు అండగా నిలవాలని ప్రభుత్వమే కొట్టె శ్రీను కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## పోలింగ్ ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు.ప్రియాంక అలా.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 11-05-2024 సాయంత్రం 4:00 గంటల వరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట నియోజకవర్గాల్లో 112 సమస్య త్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.పార్లమెంటు ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు.

## కామ్రేడ్ అంజన్న ద్వితీయ వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో అమరజీవి కామ్రేడ్ రోడ్డు అంజన్న ద్వితీయ వర్ధంతి సిపిఎం పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎండి పాషా,ఎర్ర ఉషయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ముఖ్యఅతిథిగా విచ్చేసి రోడ్డు అంజయ్య చిన్ననాటి నుండి ఎర్రజెండాకు ఆకర్షితులై తుది శ్వాస విడిచే వరకు వ్యవసాయ కార్మికులను,పార్టీ శ్రేణులను కార్మికులను ప్రాణంగా చూసుకున్నారని, అంజయ్య భౌతికంగా లేకున్నా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అంజయ్య అనేక సందర్భాల్లో పిల్లాయిపెల్లి కాలువ ఉపాధి హామీ హక్కుల కోసం సమరశీల పోరాటాల నిర్వహించి కార్యకర్తలను సన్నద్ధం చేశారని వారు అన్నారు రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఫిలాయిపల్లి కాలువ నీరు మండలానికి వచ్చే విధంగా అనేక ధర్నాలు నిరాహార దీక్షలు రాస్తారోకోలు పార్టీ శ్రేణులు వెంబడి అమర నిరాహార దీక్ష కూడా చేపట్టారన్నారు ఆయన అంతిమ శ్వాస వరకు పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘంలో పని చేసుకుంటూ సంగారెడ్డికి మీటింగ్ కు వెళ్లి తుదిశ్వాస విడిచారని సీతారాములు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మున్సిపల్ కార్యదర్శి ఎర్ర ఊశయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బోయయాదయ్య మున్సిపల్ కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్,బండారునరసింహ, బత్తులదాసు భావనలపెల్లి స్వామి బొడ్డురాజు,బండారు విక్రమ్ ప్రకాష్,ఎండి ఖయ్యూం ఎండిఖాసిం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్ రామచంద్రారెడ్డి దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## నీటి సౌకర్యం లేక విద్యుత్ సదుపాయం లేక హనుమాన్ భక్తుల అవస్థలు




ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 12 : ములుగు జిల్లా, ఇంచర్ల గ్రామ సమీపంలో ని రామస్వామి గుట్ట దగ్గర నీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యం లేక హనుమాన్ భక్తులు అవస్థలు పడుతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి నీటి సదుపాయం కోసం ఎన్నిసార్లు విన్నవించుకున్న భక్తులకు కనీసం నీటి సౌకర్యం కూడా గుడికి సంబంధించిన కమిటీ సభ్యులు చేయలేకపోతు న్నారని హనుమాన్ భక్తులు అంటున్నారు. శ్రీరామనవమి కళ్యాణం మాత్రం ఒక్కరోజు నిర్వహించి, మళ్లీ ఈ గుడిని పట్టించుకోవటం లేదని హనుమాన్ భక్తులు అంటున్నారు. విద్యుత్ సౌకర్యం లేక చీకటిలో బండి వెలుతుర్ల లో పూజలు నిర్వహించుకుంటున్నారు రాత్రిపూట పాములు, విష పురుగులు తిరుగుతున్నా యని,ఇంచర్ల గ్రామస్తులు శ్రీరామనవమి ఒక్కరోజే మా గుడి మా దేవుడు అని అంటున్నారు. తర్వాత గుడి వైపు వచ్చే నాధుడే లేరని, గుడిని పట్టించుకునే వారే లేరని హనుమాన్ భక్తులు అంటున్నారు, హనుమాన్ భక్తులు ఇంకా 21 రోజులు గుడికి వెళ్లాల్సి ఉంటుంది. హనుమాన్ భక్తులు వారి పూజలు అనంతరం ప్రతి మంగళవారం ప్రతి శనివారం ఎందరో భక్తులు గుడికి వచ్చి పోతుంటారు వాళ్లకి కనీసం కాళ్లు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేవని అంటున్నారు. ఇకనైన గ్రామ పెద్దలు స్పందించి హనుమాన్ భక్తులకి విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హనుమాన్ భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పెద్దలు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిందిగా హనుమాన్ భక్తులు కోరుచున్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గోపాల్ రెడ్డి ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన రజినీకాంత్ కుమారుని మొదటి పుట్టిన రోజు వేడుకలకుబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల యువజన ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య మండల నాయకులు కునూరు సైదిరెడ్డి మేకల నాగిరెడ్డి అమీర్ వంగూరి మహేష్ ముడుసు నిశాంత్ రవీంద్ర చారి ఇస్మాయిల్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు

## తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి.ప్రియాంక అలా.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మరియు మైక్రో అబ్జర్వర్ల తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జి కోల్టే పరిశీలనలో ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్ లైట్కన్ లో పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1105 పోలింగ్ కేంద్రాలకు గాను 1105 బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అదనంగా 20% సిబ్బందిని కేటాయించామని తెలిపారు. దీనితోపాటుగా మహిళా మరియు యూత్ పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను 225 మంది మైక్రోఅబ్సర్వర్లను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగ ప్రసాద్, ఎస్ఐసీ డిఐఓ సుశీల్, పాల్గొన్నారు.

## తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి.ప్రియాంక అలా.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మరియు మైక్రో అబ్జర్వర్ల తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జి కోల్టే పరిశీలనలో ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్ లైట్కన్ లో పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1105 పోలింగ్ కేంద్రాలకు గాను 1105 బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అదనంగా 20% సిబ్బందిని కేటాయించామని తెలిపారు. దీనితోపాటుగా మహిళా మరియు యూత్ పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను 225 మంది మైక్రోఅబ్సర్వర్లను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగ ప్రసాద్, ఎస్ఐసీ డిఐఓ సుశీల్, పాల్గొన్నారు.

## రామనామ స్మరణతో మార్మోగిన దుమ్ముగూడెం



### వైభవంగా శ్రీ ఆత్మా రాముల వారి కళ్యాణం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాల నుంచి వెలసియున్న శ్రీ ఆత్మా రామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నాలుగు గంటల నుండి గర్భాలయంలోని ధ్రువమూర్తులకు సుప్రభాతం, ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, అనంతరం ఉదయం 8 గంటలకు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి ఉత్సవమూర్తులకు ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ, భక్తుల రామనామస్మరణలతో కళ్యాణ వేడుకలను ప్రారంభించారు. కళ్యాణ క్రతువులో భాగంగా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నమునందు సీతారాముల శిరస్సులపై జిలకర బెల్లం మిశ్రమాన్ని ఉంచి అనంతరం మాంగల్య ధారణ మహోత్సవాన్ని నిర్వహించారు. తదుపరి మహా నివేదన, తీర్థ గోష్టి కార్యక్రమాలను నిర్వహించి మధ్యాహ్నం 1 గం. లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం ఐదు గంటల నుండి స్వామివారి తిరువీధి సేవ మహారథి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ రాత్రి 8:30 గంటలకు ద్వారబంధనం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి జి. సుదర్శన్, ఆలయ అర్చకులు కొంపెల్ల. సత్యనారాయణమూర్తి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు గోర్స అశోక్ కుమార్, సభ్యులు కెల్లా శేఖర్, కుప్పిలి చిట్టిబాబు, ఉబ్బ నరసింహారావు, కుర్సం రాజు, జిలకర ఉదయ్ కుమారి, కంచర్ల స్వరూప, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది,

- ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన,
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,ఆదివారం పరిశీలించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపడుతున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాగునీటి వసతి, వైద్య శిబిరం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. పిఓలు ఏపీవోలు ఓపిఓలతో కూడిన బృందాలని హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరిచూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తన దృష్టికి తేవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ....

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ ను నిర్వహించాలనీ చెప్పారు. ఉదయం 05.00 గంటలకే మాక్ పోలింగ్ చేపట్టాలన్నారు. ఉదయం 07.00 గంటలకు వాస్తవ పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని నివేదించాలనీ అన్నారు. ఈవిఎంలకు ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా, ఏమైనా సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు నివేదించాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నిబంధన ల మేరకు సీల్ వేసి రిసెప్షన్ కేంద్రాలలో అప్పగించాలనీ చెప్పారు. సజావుగా ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఎన్నికల సామాగ్రి పంపిణీ కి పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగిందని తెలిపారు ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది ఎన్నికల అధికారులు పాల్గొన్నారు,

## 2 కోట్ల 14 లక్షలకు పైగా నగదు జప్తు, 2 కోట్ల 8 లక్షలకు పైగా విడుదల

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు 2 కోట్ల 14 లక్షల 4 వేల 742 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2 కోట్ల 8 లక్షల 13 వేల 242 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు

మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 13 లక్షల 80 వేల 460 రూపాయలు,చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 61 లక్షల 77 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 33 లక్షల 44 వేల 790 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 32 లక్షల 14 వేల 790 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 47 లక్షల 42 వేల 690 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 45 లక్షల 42 వేల 690 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 57 వేల 310 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలు పరిశీలించి 22 లక్షల 95 వేల 810 రూపాయలు నగదును విడుదల చేశామని అన్నారు

సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 5 లక్షల 91 వేల 500 రూపాయలు విడుదల



చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రామనామ స్మరణతో మార్మోగిన దుమ్ముగూడెం

### వైభవంగా శ్రీ ఆత్మా రాముల వారి కళ్యాణం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాల నుంచి వెలసియున్న శ్రీ ఆత్మా రామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నాలుగు గంటల నుండి గర్భాలయంలోని ధ్రువమూర్తులకు సుప్రభాతం, ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, అనంతరం ఉదయం 8 గంటలకు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి ఉత్సవమూర్తులకు ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ, భక్తుల రామనామస్మరణలతో కళ్యాణ వేడుకలను ప్రారంభించారు. కళ్యాణ క్రతువులో భాగంగా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నమునందు సీతారాముల శిరస్సులపై జిలకర బెల్లం మిశ్రమాన్ని ఉంచి అనంతరం మాంగల్య ధారణ మహోత్సవాన్ని నిర్వహించారు. తదుపరి మహా నివేదన, తీర్థ గోష్టి కార్యక్రమాలను నిర్వహించి మధ్యాహ్నం 1 గం. లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం ఐదు గంటల నుండి స్వామివారి తిరువీధి సేవ మహారథి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ రాత్రి 8:30 గంటలకు ద్వారబంధనం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి జి. సుదర్శన్, ఆలయ అర్చకులు కొంపెల్ల. సత్యనారాయణమూర్తి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు గోర్స అశోక్ కుమార్, సభ్యులు కెల్లా శేఖర్, కుప్పిలి చిట్టిబాబు, ఉబ్బ నరసింహారావు, కుర్సం రాజు, జిలకర ఉదయ్ కుమారి, కంచర్ల స్వరూప, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మాతృమూర్తికి వందనం

### (మాతృ దినోత్సవ సందర్భంగా)

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఈ సృష్టికి మూలం అమ్మ
అమ్మ పిలుపు ఎంతో మధురం
అమ్మ ప్రేమ ఎంతో స్వచ్ఛమైంది
తన కుటుంబం తన బిడ్డలే ప్రపంచంగా బ్రతికేది అమ్మ
ఎప్పుడైతే బిడ్డకు జన్మనిచ్చి అమ్మ అవుతుందో అప్పటినుండే ఆ బిడ్డే అమ్మకు ప్రాణం
పురిటినొప్పుల్ని భరిస్తూ తన బిడ్డకు జన్మనిస్తుంది అమ్మ ఆ బిడ్డను చూసి తన కష్టాన్ని మర్చిపోతుంది అమ్మజీవితంలో ఎప్పుడూ పొందలేని ఆనందాన్ని అనుభూతిని పొందుతుంది అమ్మతన బిడ్డ స్పర్శతో తన్మయత్వంతో సంబరపడుతుంది అమ్మ
తన బిడ్డను కంటికి రెప్పలా చూసుకుంటూ అల్లారు ముద్దుగా పెంచుతుంది అమ్మ
తన బిడ్డ పిలుపు కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుంది అమ్మ
అమ్మ ఆలోచన,అమ్మ ఆనందం అమ్మ ఆశ,ప్రతి అడుగు బిడ్డే
అందుకే అమ్మ అమ్మ ప్రేమ
అనంతంకనిపించని దేవుడికంటే గొప్పదైన అమ్మ కోసం గుడులు కట్టాలని లేదు
అమ్మని అమ్మలా చూసుకుంటూ, అమ్మ చూపించే ప్రేమలో పదోవంతు ప్రేమ చూపించినా చాలుఅమ్మ ఆనందంగా ఉంటుందిఈ సృష్టిలో, అమ్మని ఆనందంగా ఉంచటం కంటే గొప్ప అనుభూతి ఏముంటుందిబిడ్డలుగా అమ్మని ఆనందంగా ఉంచుదాంఅమ్మ ప్రేమను పొందుదాం ఆనందంగా జీవిద్దాం..



# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి ...

**- ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**
ప్రజా గొంతుక పెద్దపెల్లి :

లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సూచించారు

ఆదివారం రామగిరి మండలంలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, రామగుండంలోని ఎన్టిపిసి టిటిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మీడియాతో మాట్లాడుతూ, రామగుండం అసెంబ్లీ సెగ్మెంటులో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 260 పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు

పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న 1850 పోలింగ్ కేంద్రాల వద్ద మే -13న పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు

ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు

ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సహాయ రిటర్నింగ్ అధికారులు జే.అరుణ శ్రీ, హనుమా నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# పోలింగ్ పటిష్టమైన బందోబస్తు

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు...**
**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

రామగురంం కమీషనరేట్ పరిధిలోని రెండు జిల్లాలో రేపు జరుగనున్న పోలింగ్ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఉన్న 6 డిస్ట్రిబ్యూవెన్ సెంటర్ల నుంచి సెక్టార్ అధికారులు, పోలీస్ రూట్ ముబైల్ అధికారులు, ఆర్మడ్ అధికారులతో పోలింగ్ అధికారులను పోలింగ్ పరికరాలను పోలింగ్ లొకేషన్లకు పటిష్టమైన భద్రతతో తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం జెఎన్టియు ఇంజనిరింగ్ మంథని, పన్నూర్, రామగిరి మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నియోజక వర్గం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంచిర్యాల, బెల్లంపల్లి నియోజక వర్గం, జడ్పిఎస్ఎస్ బజార్ ఏరియా బెల్లంపల్లి లోని పోలింగ్ పరికరాలు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సిబ్బందికి పోలింగ్ బందోబస్త్, భద్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగకు పటిష్టమైన భద్రత బందోబసు ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 832 సివిల్ ఫోర్స్, 384- వింగ్స్ ఫోర్స్, 300-హోమ్ గార్డ్స్,300- శిక్షణ కానిస్టేబుల్స్,700- చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన హోం గార్డ్స్,91-

ఎస్ సి సి ఎల్%ఊ% పిసి, 64- స్పెషల్ పార్టీ సిబ్బంది, 12- సి టి సి వరంగల్,90- ఎన్ సి సి క్యాడేట్స్, 443- ఐదు కంపెనీల కేంద్ర బలగాలు మొత్తం...3300 మందినీ పోలింగ్ బందోబస్త్ కు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచానీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,రామగుండం కమిషరేట్ పరిధిలో 48గంటల పాటు సైలెన్స్ పీరియడ్లో అన్ని బాడ్జీలు, ఫంక్షన్ హల్స్, గెస్ట్ హౌస్ లను చెక్ చేసి ఇక్కడ ఓటు హక్కు లేకుండా బయట నుంచి వచ్చిన వ్యక్తులను బయటకు పంపడం జరుగుతుందని, ఆకస్మికంగా వాహనాల తనిఖీల నిర్వహణ, ఓటర్లను ప్రభావితం చేసే ప్రజలను ప్రలోభాలకు గురి చేసే డబ్బులు, వస్తువులు వంచకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఇదుగుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు 144 చేయడం





జరిగిందని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ లోకేషన్లలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, సరిహద్దు రాష్ట్రాల ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నియమ నిబంధనలు ఉల్లంఘించి, ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించిన, అల్లర్లకు, గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే





ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: అచ్యుతాపురం గ్రామ సమస్యలు పరిష్కారానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అచ్యుతపురం గ్రామస్తులు లక్ష్మీ నగరం నుంచి అచ్యుతాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని నిర్మించాలని, గ్రామంలోని సుదీర్ఘకాలంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలోనే విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదివారం అచ్యుతాపురం గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో చర్చించగా, గ్రామస్తులు ఎమ్మెల్యే ముందు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. దీంతో ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో చరవాణి లో మాట్లాడి ఎన్నికల నియమావళి ముగియగానే రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని, తమ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు సానుకూలంగా స్పందించి పార్లమెంట్ ఎన్నికల బహిష్కరణ నిర్ణయాన్ని విరమించుకున్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



**- వర్కాల వెంకటేష్**
ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని వర్కాల వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## క్రీడాకారులను అభినందించిన చల్ల శ్రీనివాసరెడ్డి





**తెలంగాణ కీర్తిని చాటిన విద్యార్థులు.**
ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట గోవాలో జరిగినబీ నేషనల్ ఫెడరేషన్ కప్ కొరకు తెలంగాణ నుండి సుమారు 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో అండర్ 12- బాలికలు రజితం, అండర్ 17 బాలురు బ్రాన్జ్, అండర్ -19 బాలురు రజితం మరియు అండర్ 17 బాలికలు రజితం గెలుచుకొని తెలంగాణ కీర్తిని దేశానికి చాటారు. ఈ క్రీడలలో గుజరాత్, హర్యానా, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, పాండిచ్చేరి మరియు తెలంగాణ విద్యార్థులు పాల్గొన్నారు.పాల్గొన్న అందరూ విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు కొచ్ నసీర్ కి మేనేజర్ హేమ కి కృత్ణతలు తెలియజేసిన బాండి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అద్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి. విద్యార్థుల తల్లి దండ్రులకు కూడా మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేసి రాబోవు ఒల్లంపిక్ మరియు ఆసియన్ గేమ్స్ లో కూడా మంచి ప్రతిభను కనపరచి తెలంగాణ ప్రతిభను మరియు కీర్తిని ఖండాంతరాలకు చాటాలని కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్



-కుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం

భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి అండగా శివకుమార్

**అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోదూరు శివకుమార్ గౌడ్**
ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కోదూరు శివకుమార్ మరో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామంలో సొప్పరి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను.5000 ఐదు వేల రూపాయలుకోదూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయంఅందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ పెద్దలు యాట రామచంద్రయ్య, యాట సత్తయ్య, యాటా మహేష్, కురాం కనకయ్య, కూరాం వెంకటయ్య, తేలు శ్రీనివాస్, కురాము భాస్కర్, పసుల కమలాకర్ ,పసుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకుమాతృదినోత్సవ శుభాకాంక్షలు...





అమ్మ 'బరువు'అనుకుని
వుంటే,నా ఈ బ్రతుకు నాకు దక్కేనా...
ప్రజా గొంతుక న్యూస్,
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

మాతృదినోత్సవంసందర్భంగా అమ్మలందరికీ శుభాభినందనలుతెలియచేసిన ప్రజా గొంతుక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎద్దుల. దేవేందర్ రెడ్డి ఏ 'తరువు' అలా అనికొనివున్నా
ఈ ఫలాలు మనకడుపు నింపేవా.
అమ్మపెదవులపైచిరునవ్వునునేను.అమ్మకంటిలో అశాకిరణాన్ని నేను.
అమ్మవ్యధలో పాత్రను నేను.అమ్మతనువులో అణువుని నేను.
చనువుగా చనుబాలు అడిగినాఅంతేచనువుగా అక్కున చేరినా,ఆ మధురక్షణాలుతనివితీర్చేనా,ఆజ్ఞాపకాలుమరలొచ్చేనా,ఋణానుబంధంకాదు,అమ్మది,ఋణేతరబంధం. లేకపోతే,
కష్టపెట్టినపుడునాతొమ్మిదినెలలునాకిచ్చెయ్అనేది కదూ.
ఎవరిచేతుల్లో వున్నా, తనచూపు నామీదే.
ఎవరిసహచర్యంలోవున్నా, తనకనుపాప నేనే.
అహర్నిశలు మనల్ని కనిపెట్టుకునే అమ్మకి ఒక్కరోజేనాశుభాకాంక్షలు?
ఆ ఒక్కరోజేనాగుర్తుచేసుకునేది ?
ఈభూగర్భాన్నిమనకిచూపిన ఆగర్భానికి
ఆ గగనానికి గమనం చూపిన ఆ బ్రహ్మాంశకి
శతకోటి వందనాలు, శతసహస్ర ప్రణామాలు.
తెలియజేస్తూ అమ్మలు అందరికీ మరియొకసారి మాతృదినోత్సవశుభాకాంక్షలు తెలియజేసిన ప్రజా గొంతుక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎద్దుల.దేవేందర్ రెడ్డి.

## ఒక పేద ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సాయం చేసిన తీగల శివకుమార్ మాదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



ప్రజా గొంతుక /శంషాబాద్

శంషాబాద్ మున్సిపాలిటీలో ఒక పేద ముస్లిం యువతి వివాహానికి తీగల శివకుమార్ మాదిరాజ్ అనే హిందూ సోదరుడు ఇరవై ఐదు వేల రూపాయలను విరాళంగా అందించాడు. శివకుమార్ మాదిరాజ్ మాట్లాడుతూ శంసాబాద్ గంగా-జుమ్నీ నాగరికతకు పుట్టినిల్లు అని, ఇక్కడ హిందువులు, ముస్లింలు కలిసి జీవిస్తున్నారని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలన్నారు. ఇలాంటి సహాయాలు మరిన్ని ఉన్న నేను చేయడానికి సిద్ధంగా ఉన్నాను



# ఎన్నికల విధులకు ఎన్‌సీసీ క్యాడెట్లు...






**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తు అందరితో మర్యాదగా ప్రవర్తించాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజు సామాజిక సేవ, స్వచ్చంద ప్రాతిపదికన ఎన్‌సిసి క్యాడెట్లను ఎన్నికల విధులకు వినియోగించు కోవడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) తెలిపారు. సీపీ ఎన్నికల విధులకు హాజరైన 90 మంది ఎన్‌సిసి క్యాడెట్లకు చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి వారికీ సూచనలు చేయడం జరిగింది. పోలింగ్ భూతుల లోకి వెళ్ళకూడదు అని, ఓటర్ లను క్యూ పద్ధతి లో ఉండేలా చూడాలని, అక్కడ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది కి సహాయంగా ఉండాలని, క్రమశిక్షణతో ఉంటూ అందరితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ముసలి వాళ్లకు, వికలాంగులు ఎవరైనా ఓటు వేయడానికి వచ్చినప్పుడు బూత్ లోకి వెళ్లే వరకు వారికీ సహాయం అందించాలని తెలిపారు. వీరికి శాంతిభద్రతల పనులు అప్పగించబోమని, కేవలం ఓటరు సహాయం కోసం మాత్రమే వినియోగిస్తామన్నారు
ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ బి. స్వామి, ఆర్ఐ కె.మధు పాల్గొన్నారు.

# ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి భద్రాచలం డివిజన్ లో గల 117 పోలింగ్ కేంద్రాలలో భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను ఏర్పాటు చేసినట్లు భద్రాచలం ఏ ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ వెల్లడించారు.భద్రాచలం డివిజన్ ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది.భద్రాచలం డివిజన్ లో 1300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయటం జరిగినది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగబోయే ఓటింగ్ లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచార బోర్డులు, లౌడ్ స్పీకర్ లు ఏర్పాటుచేయకూడదు, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదు ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించ గలరు.పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా



నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరుచున్నము.

భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నది.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


## ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి భద్రాచలం డివిజన్ లో గల 117 పోలింగ్ కేంద్రాలలో భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను ఏర్పాటు చేసినట్లు భద్రాచలం ఏ ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ వెల్లడించారు.భద్రాచలం డివిజన్ ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది.భద్రాచలం డివిజన్ లో 1300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయటం జరిగినది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగబోయే ఓటింగ్ లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచార బోర్డులు, లౌడ్ స్పీకర్ లు ఏర్పాటుచేయకూడదు, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,






మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదు ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించ గలరు.పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరుచున్నము.

భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నది.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


## ఓటు మన జన్మహక్కు
## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



స్వామి అన్న ట్రస్ట్ చైర్మన్ కుమ్మరి స్వామి
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామానికి చెందిన స్వామి అన్న ట్రస్ట్ చైర్మన్ కుమ్మరి స్వామి మాట్లాడుతూ మే -13న సోమవారం రోజున తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సోమవారం రోజున జరగబోయే ఎన్నికల్లో మహిళలు , రాజకీయ నాయకులు , ఉద్యోగులు,యువకులు,భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలింగ్ కేంద్రంలో మీరు వేసే ఓటు ఒక్క నిమిషమైనా మన భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ మీ ఓటును వృధా చేసుకోకుండా మీ యొక్క ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు మన జన్మహక్కు అభివృద్ధి చేసే వ్యక్తికి వెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేశారు.

## ఓటు మన జన్మహక్కు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల



చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామానికి చెందిన పన్నాల రాజు రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగంగా కలిపించిన పవిత్ర మైనది ఓటు దాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా వినియోగించు కోవాలి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే -13న సోమవారం రోజున తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఓటు మనజన్మహక్కుఅమూల్యమైనదని నేడు జరగబోయే ఎన్నికల్లో మహిళలు,రాజకీయ నాయకులు,ఉద్యోగులు,యువకులు,భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలింగ్ కేంద్రంలో మీరు వేసే ఓటు ఒక్క నిమిషమైనా మన భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ మీ ఓటును వృధా చేసుకోకుండా మీ యొక్క ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు మన జన్మహక్కు అభివృద్ధి చేసే వ్యక్తికి వెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేశారు

# ఓటుకు వేళాయె!

**నేడే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్.. కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకూ నేడే**
**ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు**
**సమస్యాత్మక ప్రాంతాల్లో గంట ముందే పూర్తి**
**ముందే క్యూలైన్‌లో ఉంటే ఎంతసేపైనా అవకాశం**
**35,809 కేంద్రాలు.. 2,79,519 మంది సిబ్బంది**
**17 పార్లమెంటు స్థానాల్లో 525 మంది అభ్యర్థులు**
**ఎన్నికల సిబ్బందికి వ్యక్తిగత వస్తువులతో కిట్ అందజేత**
**కొడంగల్‌లో ఓటు వేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి**
**గవర్నర్లు దత్తాత్రేయ, ఇంద్రసేనారెడ్డి హైదరాబాద్‌లో**
**ఎన్నికల విధుల్లో ప్రభుత్వ ఉద్యోగికి గుండెపోటు**
**యాదాద్రి జిల్లాకు చెందిన బొడ్డుపల్లి నర్సింహ మృతి**

**ఓట్ల పండుగకు వేళైంది! ఐదున్నర నెలల క్రితం రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు.. ఢిల్లీలో తమ ప్రతినిధులుగా ఎవరు ఉండాలో నిర్ణయించుకునే రోజు వచ్చేసింది!! రాష్ట్రంలో ప్రధానంగా పోరు కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఉండగా.. బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది! ఈ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఈసీ పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 35,809 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది! 60 వేల మందికి పైగా పోలీసులు... 160 కంపెనీల కేంద్ర బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు చేసింది. ఇక ఓటర్లదే ఆలస్యం.**



హైదరాబాద్, మే 12 :
రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. దేశంలో నాలుగో విడతలో భాగంగా రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో సోమవారం పోలింగ్ జరగనుంది. వీటితోపాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ కూడా సోమవారమే జరగనుంది. ఈ ఎన్నికల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో సమస్యాత్మక ప్రాంతాల్లోని 9,900 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల సంఘం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకుగాను తెలంగాణ వ్యాప్తంగా 48 గంటలు ముందుగానే 144 సెక్షన్‌ను అమల్లోకి తెచ్చారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం ఒక గంట ముందుగానే పూర్తిచేయనున్నారు. నిర్ణీత సమయానికి ముందే ఓటర్లు క్యూలైన్లలో నిలబడి ఉంటే.. వారు ఓటు వేసేందుకు ఎంత సమయమైనా అవకాశం కల్పించనున్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కావడానికి గంటన్నర ముందే ఉదయం 5.30 గంటలకు అన్ని పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంల పనితీరును అంచనా వేసేందుకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,79,519 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. పోలింగ్‌కు 44,906 ఈవీఎం కంట్రోల్ యూనిట్లు, 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీ ప్యాట్‌లను సిద్ధం చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఆదివారం సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

**పోలింగ్‌కు పటిష్ట భద్రత..**

పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌కు రాష్ట్ర పోలీసులు 60 వేల మందితోపాటు 160 కంపెనీల కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్రాల హోంగార్డులు, భద్రతా బలగాలు 20 వేల మంది, యూనిఫామ్ సర్వీసుల సిబ్బంది 12 వేల మంది భద్రతా ఏర్పాట్లలో పాల్గొంటున్నారు. కాగా, రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల పరిధిలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఇతర ప్రధాన పార్టీలతోపాటు, ఇండిపెండెంట్ అభ్యర్థులు 525 మంది ఈ ఎన్నికల్లో పోటీలో ఉన్నారు. వారి భవితవ్యం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,32,16,948 మంది ఓటర్ల చేతిలో ఉంది. మొత్తం ఓటర్లలో మహిళలు 1,67,00,574 మంది, పురుషులు 1,65,13,014, థర్డ్ జెండర్ ఓటర్లు 2,760 మంది ఉన్నారు. స్థానిక పరిస్థితులు, రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ఇతర పరిస్థితులపై ఆయా పార్లమెంటు నియోజకవర్గాల్లో అభ్యర్థుల భవితవ్యం ఆధారపడి ఉంది.

**ఓటుహక్కు వినియోగించుకోనున్న ప్రముఖులు**

లోక్‌సభ ఎన్నికల్లో సోమవారం పలువురు ప్రముఖులు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ హైదరాబాద్‌లోని రామ్‌నగర్‌లో ఓటు వేయనుండగా, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి కూడా నగరంలోనే ఓటు వేయనున్నారు. కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సతీమణితో కలిసి మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే కొడంగల్‌లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

ఇందుకోసం ఆదివారం రాత్రే తన కుటుంబసభ్యులతో కలిసి సీఎం కొడంగల్‌కు చేరుకున్నారు. కాగా, మాజీ సీఎం కేసీఆర్ దంపతులు చింతమడకలో ఓటు వేయనున్నారు. ఇక అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే వికారాబాద్ నియోజకవర్గం, మర్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తన ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

# పోలవరం ముంపు సర్వేపై ఏపీ పేచీ!



కేంద్ర జల్‌శక్తిశాఖ ఆదేశాలు బేఖాతర్
సంయుక్త సర్వేకు ఆదేశించి ఏడాది
ఇప్పటికీ స్పందించిన ఏపీ సర్కారు
చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, మే12

పోలవరం ప్రాజెక్టు ముంపు, బ్యాక్ వాటర్ ప్రభావం అం శాలపై ఏపీ ఆది నుంచీ మీనమేషాలు లెక్కిస్తున్నది. ముంపుపై సర్వే చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ నే, అడుగు కూడా ముందుకేయడం లేదు. సర్వే చే యిస్తామని చెప్పిన కేంద్రజల్‌శక్తి శాఖ మౌనం వహిస్తున్నది. సీజన్ ముంచుకొస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై మొద్దు నిద్రపోతున్నది. జాయింట్ సర్వే చేయించే అంశంపై అటు పీపీఏను, ఇటు కేంద్రాన్ని సంప్రదించిన దాఖలాల్లేకుండా పోయాయి. పోలవరం ప్రాజెక్టుకు ముంపుతోపాటు, అనేక సాంకేతిక అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ తెలంగాణ, ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అన్ని రాష్ట్రాలతో ఏకాభిప్రాయం సాధించాలని కోర్టు ఆదేశించింది. సీడబ్ల్యూసీ పలుమార్లు అన్ని రాష్ట్రాలతో సమావేశం నిర్వహించగా, తెలంగాణ బలమైన వాదనలు వినిపించింది.

పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణకు భారీగా ముంపు ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నది. ప్రాజెక్టు ఎఫ్ఆర్ఎల్ వద్ద నీటిని నిల్వ చేసిన సందర్భంలో 891 ఎకరాలు ముంపున కు గురవుతున్నాయని, మారిన డ్యామ్ డిశ్చార్జి డిజై న్ వల్ల ముంపు పెరిగే అవకాశం ఉందని వాదించింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోతున్నదని, భద్రాచలం వద్ద ఊహించిన దానికంటే ఎక్కువ వర ద వచ్చిందని తెలిపింది. బ్యాక్ వాటర్ ఎఫెక్ట్ కారణంగా నదీ తీరాలు, 31 ఇతర ప్రధాన, మధ్యస్థ వా గుల వెంబడి డ్రైనేజీ రద్దీ సమస్య ఉంటుందని పేర్కొన్నది. ప్రధాన నది వరదల ప్రభావం 60 గ్రామాలపై ఉంటుందని తెలంగాణ ఆది నుంచీ డిమాండ్ చేస్తున్నది. వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సీడబ్ల్యూసీకి ఆధారాలతో విన్నవించింది. 2018, 2020, ఎన్జీటీ ఆర్డర్లకు అనుగుణంగా జరిపిన అధ్యయనం ఫలితాలను తెలంగాణ ఊటంకించింది. భద్రాచలం వరదలను కూడా ఉదహరించింది. ఎట్టకేలకు తెలంగాణ వాదనలతో కేంద్రం ఏకీభవించడంతో, జాయిం ట్ సర్వే చేపట్టాలని పీపీఏ, ఏపీ ప్రభుత్వానికి కేంద్ర జలసంఘం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది.

జాయింట్ సర్వేకు అనేక కొర్రీలు

పోలవరం బ్యాక్ వాటర్ ఎఫెక్ట్‌పై ఉమ్మడి సర్వే చేపట్టేందుకు ఏపీ, పీపీఏ ఆది నుంచీ తాత్సారం చేస్తున్నది. ఒకదశలో సర్వే చేసేది లేదని తేల్చి చెప్పాయి. సీడబ్ల్యూసీ జోక్యం చేసుకుని ఏపీని సమన్వయంతో సంయుక్త సర్వే చేపట్టాలని పీపీఏకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీంతో అయిష్టంగానే జాయింట్ సర్వేకు పీపీఏ, ఏపీ అంగీకరించాయి. అయినా కొర్రీ లు పెడుతూ జాప్యం చేస్తున్నది. సీడబ్ల్యూసీ మరోసారి ఉమ్మడి సర్వేకు నియమిత కాలపరిమితిని విధి స్తూ పీపీఏకు అల్టీమేటం జారీ చేసింది. తొలుత తెలంగాణ, ఏపీలతో సమావేశం నిర్వహించి, ఉమ్మడి సర్వే ను చేపట్టాలని నొక్కిచెప్పింది. ఏపీ సహకరించకపోయినా సర్వే బాధ్యత పీపీఏదేనని తేల్చిచెప్పి ఏడాది గడిచింది. సీడబ్ల్యూసీ అల్టీమేటంతో పీపీఏ, ఏపీ కొంత హడావుడి చేసి జాయింట్ సర్వేకు ప్రత్యేక అధికార బృందాన్ని నియమించాయి. సర్వేకు తేదీలను తెలియజేయాలని తెలంగాణకు సమాచారం అందించాయి. తీరా సర్వే చేసేందుకు వచ్చిన ఏపీ మళ్లీ పేచీ పెట్టింది. తెలంగాణ డిమాండ్ల మేరకు సర్వే చేయడం కుదరదని, పోలవరం ప్రాజెక్టు ఎఫ్ఆర్ఎల్ 150 అ డుగుల మేరకు నీటినిల్వ వల్ల గతంలో బూర్గుంపాడు వరకు తేల్చిన ముంపు వరకే సర్వే చేస్తామని కొర్రీ పెట్టి సర్వే నిలుపుదల చేసింది. సీడబ్ల్యూసీ సూచన మేరకు సర్వే కుదరదని, ఒకవేళ అదే చేస్తే జాతీయ ప్రాజెక్టుపై తీవ్ర ప్రభావం పడుతుందని వితండ వాదానికి తెరలేపి సర్వేను అటకెక్కించింది.

చోద్యం చూస్తున్న కేంద్రం

పోలవరం ముంపుపై సర్వేకు ఏపీ ఆది నుంచీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. కేంద్రం ఆదేశాల ను అమలు చేయడంలో పీపీఏ కూడాప్రేక్షకపాత్రనే పోషిస్తున్నది. ఇదే విషయమై బీఆర్ఎస్ ప్రభుత్వం పీపీఏకు అనేక సార్లు లేఖలు రాసినా స్పందన లేదు. పీపీఏ నిర్లక్ష్యం, ఏపీ కాలయాపన, జాయింట్ సర్వే ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న తీరుపై కేంద్రానికి ఫిర్యా దు చేసింది. అయినా కేంద్రం ఎలాంటి చర్య లు తీసుకోకుండా కేవలం లేఖలు రాస్తూ చేతులు దులుపుకుంటున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఈ విషయంపై దృష్టి సారించిన దాఖలాలు కూడా లేవు. మరోవైపు సీజన్ సమీపిస్తున్నందున ఇప్పటికైనా సర్వేకు ఏపీపై ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ ఇంజినీర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.